1
నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | సెప్టెంబర్ 28, 2023 | www.navatelangana.com

బీమా రైతుకు ధీమా

కౌటాల : బీమా రైతుకు ధీమాని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో బాధిత కుటుంబానికి రైతు బీమా చెక్కును అందజేశారు. మండల కేంద్రానికి చెందిన రైతు పంబాల పర్వతాలు గత మూడు నెలల క్రితం మరణించాడు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే బీమా పథకం క్రింద పర్వతాలుకు మంజూరైన రూ.ఐదు లక్షల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, రైతు రాజ్యామే ధ్యేయంగా ముందుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, సర్పంచ్ వొజ్జెల మౌనీష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వసంత్‌రావ్, వ్యవసాయ అధికారి రాజేష్, నాయకులు నహీం హైమద్, డబ్బ బాపు పాల్గొన్నారు.



డెంగ్యూతో బాలుడి మృతి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని హర్కాపూర్‌తండాకు చెందిన రాథోడ్ దిలీప్(13) డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. జడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలుడికి కొన్ని రోజులుగా జ్వరం వస్తోంది. కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేర మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు గ్రామ పెద్ద ఉమాజి నాయక్ తెలిపారు. రాథోడ్ ధనరాజ్-సంగీతబాయి దంపతుల రెండో కొడుకు అనుహ్య రీతితో డెంగ్యూతో మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



గృహలక్ష్మీ వరించేదెప్పుడో..?

- దరఖాస్తుల పరిశీలనకే పరిమితమైన పథకం
- అర్హులైన లబ్ధిదారుల గుర్తింపులో తీవ్ర జాప్యం
- సొంతింటి నిర్మాణం కోసం వేలాది మంది నిరీక్షణ
- ఎన్నికల కోడ్ వస్తే ఆగిపోతుందని భయం
- అనుమతులపై అధికారవర్గాల్లోనూ అయోమయం

పేదోడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన గృహలక్ష్మీ పథకం అర్హుల దరికి చేరడం లేదు. దరఖాస్తులు స్వీకరించి నెల రోజులు గడుస్తున్నా ఎలాంటి ముందడుగు కనిపించడం లేదు. తీసుకున్న దరఖాస్తులను పరిశీలన చేపట్టిన అధికారులు అర్హులను గుర్తించి ఎమ్మెల్యేలకు అందజేశారు. కానీ వీటిలో తొలి విడత అందించే లబ్ధిదారుల వివరాలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గుర్తించి జిల్లా కలెక్టర్‌కు అందజేయాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు ఒకరిద్దరు ఎమ్మెల్యేలు మినహా ఎవరూ సంబంధిత జాబితాలను ఉన్నతాధికారులకు అందించలేదని తెలిసింది. దీంతో అర్హులైన వారికి గృహలక్ష్మీ పథకం అందని ద్రాక్షగానే మారుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క అక్టోబర్ రెండు లేదంటే మూడో వారంలో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అధికార యంత్రాంగం కూడా ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. కోడ్ వస్తే ఈ పథకం ఆగిపోతుందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారవర్గాల్లోనూ ఈ పథకం వర్తింపుపై అయోమయం నెలకొంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఇంటి జాగా కలిగి ఇండ్లు లేని వారికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని భావించింది. ప్రభుత్వం తొలి దఫా కింద నియోజకవర్గానికి 3వేల ఇంటి నిర్మాణాలకు రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని సంకల్పించింది. కిందటి ఆగస్టు 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అదే నెల 25వ తేదీ వరకు దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి అర్హుల ఎంపిక చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో 64,914 దరఖాస్తులు రాగా వివిధ కారణాలతో అనేక దరఖాస్తులను తిరస్కరించిన అధికారులు ఇందులో 26,215 మందిని అర్హులుగా గుర్తించారు. ఈ జాబితాను జిల్లా అధికారులు ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులకు పంపించారు. వీరు తొలి దఫా కింద ఎంపిక చేయాల్సిన లబ్ధిదారులను గుర్తించి తుది జాబితాను జిల్లా కలెక్టర్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ జాబితా వస్తే సంబంధిత ఉన్నతాధికారులు ఇంటి నిర్మాణాలకు సంబంధించి అనుమతులిచ్చేందుకు అవకాశం ఉంటుంది. కానీ ఈ జాబితా అందించడంలో తీవ్ర జాప్యం కారణంగా అర్హులైన లబ్ధిదారులకు సొంతింటి కల దూరమవుతోందనే విమర్శలున్నాయి.

కోడ్ వస్తే ఆగిపోతుందని భయం..!

తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ తొమ్మిదేండ్ల నుంచి ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు చేపట్టలేదు. ప్రభుత్వం ఇది వరకు డబుల్ బెడ్ రూంలు కట్టిస్తామని హామీనిచ్చినా కార్యరూపం దాల్చలేదు. ఇటీవల సొంత జాగా కలిగిన వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలు ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించింది. ఇందుకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసినా ఇంటి నిర్మాణాలకు మాత్రం అనుమతివ్వడం లేదు. దీంతో వేలాది మంది లబ్ధిదారులు సొంతింటి నిర్మాణం ఆశగా ఎదురుచూస్తున్నారు. మరోపక్క వచ్చే నెల రెండు లేదంటూ మూడో వారంలోనే ఎన్నికల కోడ్ వస్తుందని ముమ్మర ప్రచారం జరుగుతోంది. అధికారులు సైతం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమై ఉండటంతో అర్హులైన లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైంది. ఎన్నికల కోడ్ వస్తే ఇంటి నిర్మాణాలకు బ్రేక్ పడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఇండ్లు లేక అనేక మంది తడకల గుడిసెలు, రేకుల షెడ్డుల్లో జీవనం సాగిస్తున్నారు. వీరంతా ప్రభుత్వ కరుణ కోసం ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పది మంది ఎమ్మెల్యేలు ఉండగా ఒకరిద్దరు మినహా ఎవరూ మిగితా వారు అర్హుల జాబితాను కలెక్టర్లకు అందించలేదని తెలిసింది. అందజేసిన వారిలోనూ పూర్తిస్థాయిలో కాకుండా కేవలం 400 నుంచి 500మంది అర్హుల వివరాలను మాత్రమే అందించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఆలస్యం చేయడం మూలంగా అర్హులైన వేలాది మంది నిరుపేదలు సొంతింటికి దూరం కావాల్సి వస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోపక్క ఈ పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనే విషయం అధికారులకు కూడా తెలియని పరిస్థితి ఉంది. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే అర్హులకు అనుమతి మంజూరు పత్రాలు అందించేందుకు వీలుంటుందని తెలుస్తోంది.



గృహలక్ష్మీ దరఖాస్తుల స్వీకరణ(ఫైల్)

లబ్ధిదారుల గుర్తింపు పూర్తయింది : బసవేశ్వర్, గృహనిర్మాణశాఖ నోడల్ అధికారి

జిల్లాలో గృహలక్ష్మీ పథకం వర్తింపజేసే లబ్ధిదారుల గుర్తింపు పూర్తయింది. ఈ జాబితాలను అధికారులు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు అందించారు. వారి నుంచి అర్హుల వివరాలు ఉన్నతాధికారులకు అందజేయాల్సి ఉంది. ఈ జాబితా వచ్చిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించేందుకు అవకాశం ఉంటుంది.

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య శిబిరాలను నిర్వహిచాలని మండల సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం నాయకులు మిడివెల్లి రాజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతున్న జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విష జ్వరాలతో ప్రజలు మరణిస్తున్న వార్తలు వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం సక్రమంగా అందక ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారన్నారు. విషజ్వరాలపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క ప్రమోద్, శ్రీను, సాయి, రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-కౌటాల

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 50కి కొత్త ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక పింఛన్ అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇస్తున్న పింఛన్ ఆసరాగా ఉంటుందన్నారు. అన్ని వర్గాలకు సమూచిత న్యాయం చేస్తూ సంక్షేమంలో రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, సర్పంచ్ వొజ్జెల మౌనీష్, నాయకులు డబ్బ బాపు, నహీం హైమద్, కార్యదర్శి సాయికృష్ణ ఉన్నారు.

ఇంజనీరింగ్ సబ్ డివిజన్ ఏర్పాటు




కౌటాల : మండలకేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన సబ్ డివిజన్‌ను ఏర్పాటుచేశారు. దీనిని పంచాయతీ రాజ్ ఈఈ రామ్మోహన్‌రావుతో కలిసి ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ ప్రారంభించారు. మండల కేంద్రంలో సబ్ డివిజన్ ఏర్పాటు చేసి పనులను ఇక్కడే నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వొజ్జెల మౌనీష్, ఏఈలు మగ్బుల్‌హుస్సేన్, కృష్ణారావు, ఆత్మారాం, ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్ పాల్గొన్నారు.

సింగరేణిలో మూడు రోజుల సమ్మె వాయిదా

నస్పూర్ : కోల్ ఇండియా చైర్మన్ పీఎం ప్రసాద్ ఇచ్చిన హామీ మేరకు అక్టోబర్ 5, 6, 7 తేదీలలో నిర్వహించనున్న సమ్మెను వాయిదా వేస్తున్నట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో కోల్ లిమిటెడ్ యాజమాన్యం హెచ్ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ, ఏఐటీయూసీ 5 యూనియన్ల నాయకుల మధ్య చర్చలు జరిగాయన్నారు. ఎన్సీడబ్ల్యూఏకు సంబంధించి భారత ప్రభుత్వం నుండి అనుమతి పొందినందుకు తాను అన్ని విధాలా కృషి చేస్తానని సీఐఎల్ చైర్మన్ తెలిపినట్లు పేర్కొన్నారు. సీఐఎల్ అధికారులు సానుకూలంగా స్పందించకుంటే అక్టోబర్ 12వ తేదీ నుండి మూడు రోజులపాటు సమ్మె చేయనున్నట్లు పేర్కొన్నారు.

కేసీఆర్ సేవాదళ్ ఉపాధ్యక్షులుగా ప్రతాప్

మందమర్రి : మందమర్రి డివిజన్ కేసీఆర్ సేవాదళ్ ఉపాధ్యక్షులుగా ప్రతాప్ సారంగపాణిని నియమించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ సింగరేణి కార్మిక రంగంలో సేవాదళం విస్తరణకు కృషి చేస్తూ బుధవారం రాష్ట్ర అధ్యక్షులు అమీర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అబ్బాస్ సింగరేణి కార్మిక శాఖలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సింగరేణి అధిక లాభాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. దసరా కానుకగా సింగరేణి కార్మికులకు 32శాతం లాభాల వాటాను ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



వినాయక పూజలో ఎమ్మెల్యే

కౌటాల : మండలంలోని కన్నెపెల్లి గ్రామంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వినాయకుడి పూజలో పాల్గొని యువకులకు టీ షర్టులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని, శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనాన్ని జరుపుకొవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, సర్పంచ్ మోర్లె రమేష్, ముత్తంపేట సర్పంచ్ ఆదె శ్రీనివాస్, నాయకులున్నారు.

అంగన్‌వాడీల వంటావార్పు

నవతెలంగాణ-బేల

సమ్మెలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు బుధవారం వంటావార్పు చేపట్టారు. కార్యక్రమంలోఅంగన్వాడీలు మంగళ, సునీత, పద్మ, విశాఖ, అనిత, సునీత, గోదావరి, రాధ, లక్ష్మి, రమ, జయ, మీరా పాల్గొన్నారు.

తాండూర్ : మండలంలోని అంగన్‌వాడీలు బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించి నిరసన తెలిపారు. 17 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. న్యాయమైన డిమాండ్లను సాధించే వరకు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వం స్పందించి జేఏసీ నాయకులకు చర్చలు జరపాలన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత అన్నారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేపడితే పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు, యూనియన్ నాయకులున్నారు.

తాంసి: అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర అధ్యక్షురాలు సునీత అన్నారు. బుధవారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలలో సమ్మె శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను చిన్న చూపు చూడడం భావ్యం కాదన్నారు. కంటి తుడుపుగా చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించకుండా అవమానపర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కిరణ్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, నర్సమ్మ, దేవమ్మ, గంగమ్మ, భాగిర్త, విజయలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

తలమడుగు : అంగన్‌వాడీల సమ్మెకు మాల సంక్షేమ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మాల సంఘ నాయకులు నిమ్మల ప్రశాంత్, కుమ్మరి సత్యనారాయణ, నేతుల గంగన్న, సూరం రాహుల్, హర్ష రమేష్, ఆనంద్, రావుల నర్సింగ్, లింగాల రాకేష్, దేవన్న పాల్గొన్నారు.



తాండూర్ :



తాంసి :



ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రాజెక్ట్‌కు శాపంగా మారింది : సతీష్‌రెడ్డి

కడెం : ప్రభుత్వ నిర్లక్ష్యమే కడెం ప్రాజెక్ట్‌కు శాపంగా మారిందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి అన్నారు. హరిత రిసార్ట్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 15వ నెంబర్ గేట్‌వేట్ విరిగి పడడంతో వేల క్యూసెక్కుల నీరు గోదావరిలోకి వృథాగా పోతుందన్నారు. ప్రాజెక్ట్‌పై తెల్ల సున్నం వేసి అధికార యంత్రాంగం చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు. ఆయకట్టుపై చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు బాబ్లు, నాయకులు రహీం, యాదగిరి, సత్యం, చారి, కుమార్, మల్లయ్య యాదవ్, రాజన్న, గంగన్న పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలి

- కలెక్టర్ రాహుల్‌రాజ్
- ఘనంగా బాపూజీ జయంతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మలిదశ తెలంగాణ రాష్ట్ర పోరాటయోధుడు, మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ చౌక్‌లో 108వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జోగురామన్నతో కలిసి జ్యోతి వెలిగించి, పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ మలిదశ పోరాటంలో పాల్గొన్న పోరాటయోధుడని, ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. క్విట్ ఇండియా పోరాటంలో సైతం పాల్గొన్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. మహనీయుల సేవలను స్మరిస్తూ జయంతి, వర్థంతులను అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన బాపూజీ ఆదర్శప్రాయుడని, ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలోని వాంకిడి గ్రామానికి చెందిన బాపూజీ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమాలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజలింగు, మాజీ రాష్ట్ర డెయిరీ, చైర్మెన్ లోక భూమారెడ్డి, కుల సంఘాల నాయకులు ఆశమ్మ, దత్తు, బేత రమేష్, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్ని తెలంగాణ ప్రజల కొరకు త్యాగం చేసిన మహనీయుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో తొలి పోరాటాన్ని ప్రారంభించి తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచి రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించారన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి అల్లూరి రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మన్ బాపూజీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్, తెలుగు యువత అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న, ప్రధాన కార్యదర్శి టి చంద్రయ్య, రాష్ట్ర టీఎన్టీయూసీ కార్యదర్శి భాను రాజేశ్వరరావు, మండల నాయకులు జక్కుల సుభాష్, సురేందర్ పాల్గొన్నారు.

కౌటాల : మండల కేంద్రంలోని మార్కేండేయ ఆలయ ఆవరణలో పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు మార్త చంద్రకళ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సామల రేఖ, కార్యదర్శి వాసాల కళ్యాణి, సభ్యులు సునీత, శోభ, కృష్ణవేణి, విజయలక్ష్మి, శ్రీనివాస్, పిట్ట రాజన్న ఉన్నారు.



చెన్నూర్ లో

చెన్నూర్ : బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు మండల అధ్యక్షుడు తగరం వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేష్, ప్రధాన కార్యదర్శి సైదల శ్రీనివాస్, నాయకులు తాండ్ర దేవేందర్, మోతే కిరణ్ కుమార్, ఆదర్శ్, తగరం శంకర్, తాండ్ర నరేష్ పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్



నవతెలంగాణ-కడెం

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆశా వర్కర్ల సమ్మెకు మద్దతు తెలుపుతూ సురేష్ మాట్లాడారు. ఆశా కార్యకర్తలు పని ఒత్తిడిని తట్టుకొని నిత్యం సేవలందిస్తున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని ఆశాలు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కనీస వేతనం నిర్ణయించే వరకూ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జ్యోతి, గంగలక్ష్మి, పార్వతి, మారతా, గోదావరి, ఆశాలత పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన బుధవారం 3వ రోజుకు చేరుకుంది. ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో ఎనలేని సేవలు చేశామని, ప్రభుత్వం తమను గుర్తించి న్యాయమైన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. కాగా వీరి సమ్మెకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ సంఘీభావం తెలిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ పీఓ, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హిందీ జూనియర్ లెక్చరర్ సరితరాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ డే జరుపుకోవడం ఆవశ్యకత గురించి తెలిపారు. అలాగే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసే వివిధ సామాజిక కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్‌లో చేరడం వల్ల లాభాల గురించి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ జగ్రామ్ అంతర్వేది, ఎన్ఎస్ఎస్ పిఓలు దాగిరి దయాకర్, అష్రఫ్ అలి, అధ్యాపకులు డాక్టర్ ఎ.శ్రీనివాస్, టి.ప్రతాప్‌సింగ్, రమేష్‌రెడ్డి, డాక్టర్ ఎం.నర్సింగరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉన్నారు.

రైతుల అభివృద్ధి కోసమే సహకార సంఘాలు

నవతెలంగాణ-తలమడుగు



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంలో బుధవారం మహాజన సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు అండగా ఉంటాయన్నారు. సహకార సంఘం ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్నామని తెలిపారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ నల్ల పద్మాకర్‌రెడ్డి, సీఈఓ మోతే శ్రీనివాస్, డైరెక్టర్లు ప్రతాప్, లింగారెడ్డి, శ్రీనివాస్, గంగమ్మ మేనేజర్ రవిందర్, సహకార సిబ్బంది గంగయ్య, సాగర్, భీంరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్యాస్ లీకేజీతో తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

గ్యాస్ లీకేజీతో మంటలు చెలరేగి ప్రమాదం తప్పిన ఘటన రామాయి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం చోటుచేసుకుంది. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిమిత్తం వంట చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గ్యాస్ లీకేజీతో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు, పాఠశాల సిబ్బంది వెంటనే మంటలను ఆర్పివేశారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వంట మనిషి సిరిపురే వనిత అన్నం వండిన తర్వాత పప్పు వేశామని, గ్యాస్ లీకేజీతో ఒక్కసారి మంటలు చెలరేగాయని తెలిపారు. వనిత చేతులకు, గంగుబాయి తలకు గాయాలయ్యాయి. వారిద్దరిని 108 అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు.

భగత్‌సింగ్ విగ్రహానికి స్థలం కేటాయించాలి



నవతెలంగాణ-నిర్మల్

స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ విగ్రహం కోసం స్థలం కేటాయించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ అన్నారు. విగ్రహానికి స్థలం కేటాయించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చిన్న వయసులో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వెంటనే విగ్రహం కోసం పట్టణంలో స్థలాన్ని కేటాయించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు దిగంబర్, మున్నా, ఆకాష్, జగన్ ఉన్నారు.

స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో పట్టణ సమైక్య సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సౌజన్యంతో పట్టణ సమైక్య సంఘాలను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను చైర్మన్ ప్రారంభించారు. స్టీల్ బ్యాంక్ పని విధానాన్ని వారితో కలిసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ఈ స్టీల్ బ్యాంక్ సేవలు ఉపయోగపడతాయన్నారు. పెరుగుతున్న ప్లాస్టిక్ నివారణపై ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధిస్తూ స్టీల్ వస్తువులను వినియోగానికి తీసుకురావడమే ప్రధాన ఉద్దేశమని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఈ సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, కౌన్సిలర్ బండారి సతీష్, శ్రీనివాస్, పవన్ నాయక్, పరమేష్, లక్ష్మిన్, డీఎంసీ శ్రీనివాస్, మెప్మా ఇంచార్జ్ వెంకటేష్, భాగ్యలక్ష్మి, సునీత, గంగన్న పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కడెం

మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తున్నా స్పందించడం లేదన్నారు. సెప్టెంబర్ 28 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బంద్ పెడుతున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పెంచిన గౌరవ వేతనాన్ని నెలలు గడిచినా ప్రభుత్వం ఇప్పటిదాకా చెల్లించలేదని పేర్కొన్నారు. జీవో 8 ప్రకారం పెరిగిన వేతనాలను ఏరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తవ్వ, రవీంద్ర, శంకరమ్మ మండల కార్యదర్శి వెంకవ్వ విజయ పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలో వాడవాడల కొలువు దిగిన గణనాథులను బుధవారం గోదావరిలో నిమజ్జనం చేశారు. అలంకరించిన రథాలలో గణనాథులను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. యువకుల నృత్యాల మధ్య ఊరేగింపు సాగింది. గణనాథుల నిమజ్జనానికి ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

- ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్లెక్సీ తగిలి ప్రమాదం
- ముగ్గురికి తీవ్ర గాయాలు







నవతెలంగాణ-ఖానాపూర్

వినాయక నిమజ్జనోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో బుధవారం బాలల గణేష్ శోభయాత్రలో ట్రాన్‌ఫార్మర్‌కు ఫ్లెక్సీ తగలడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ట్రాక్టర్‌లో ఉన్న పిల్లలు దూకే ప్రయత్నంలో ముగ్గురు పిల్లలకు గాయాలయ్యాయి. అల్లెపు అరవింద్, సూర రాకేష్, ఓర్సు రాకేష్‌కు తీవ్ర గాయాలవడంతో హుటాహుటిన నిర్మల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు, బాధితుల కుటుంబీకులు ఆరోపించారు. కాలనీలోని రోడ్లు సక్రమంగా లేవని, చిన్నగా ఉన్న రోడ్డుపై ఓ పక్క మిషన్ భగీరథ నీటి కోసం తవ్వకాలు చేపట్టారని తెలిపారు. మరో పక్క మొరం ఉండటం వల్ల ట్రాక్టర్ ఊగి ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలిందన్నారు. గతంలో ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని తెలిపారు.

అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు

పట్టణంలో గురువారం జరగబోయే వినాయక శోభయాత్రను దృష్టిలో ఉంచుకొని బుధవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మాట్లాడుతూ వినాయక శోభాయాత్రను పట్టణ ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, వినాయక విగ్రహాలు వచ్చే ప్రధాన రహదారుల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను, చెట్టు కొమ్మలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరిలో నిమజ్జనం చేయడం కోసం క్రేన్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎస్సై లింబాద్రి, విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నిర్మల్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయం ఎదుట గల విగ్రహానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, రాజకీయ నాయకుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిప్రధాత లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, పద్మశాలి సంఘ నాయకులు రమణ, మార్కెట్ కమిటీ అధ్యక్షులు చిలుక రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం అశోక్, యువజన సంఘం అధ్యక్షులు, కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, రవికుమార్, భూమన్న, పెండం శ్రీనివాస్, ఆత్మారాం, కుర్ర నరేష్, గంగయ్య, చిలుక గంగాధర్, దత్తాత్రి, గోవర్ధన్ పాల్గొన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోనూ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో నిర్వహించారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించారని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా లక్ష్మణ్ బాపూజీ నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, బిసి సంక్షేమ నాయకులు బిట్లింగ్ నవీన్, డా.కృష్ణంరాజు పాల్గొన్నారు.

బోథ్ : ధన్నూర్-బిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆసాల సదాశివ్, ఎంపీపీ తుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గంగయ్య, ఎంపీటీసీ నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ స్వప్న, బిఎస్పీ నాయకుడు పంచాక్షరి, పట్టణ అధ్యక్షుడు సామల సంతోష్, ఎర్రన్న, శంకర్, రాజేశ్వర్, నర్సయ్య, రాజశేఖర్, విష్ణు, చంద్రకాంత్, నారాయణ పాల్గొన్నారు.

కుభీర్ : మండల కేంద్రంలో పాటు పార్డి-బి, పల్సి, సోనారి తదితర గ్రామాల్లో లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుభీర్‌లో సర్పంచ్ మీరా విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్ మండల నాయకులతో కలిసి లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బోయిడి విఠల్, నగేష్, వివేకానంద, లింబాద్రి, ఉప సర్పంచ్ విక్రమొద్దీన్ పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంలో పద్మశాలి సంఘ భవనంలో బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కె. గంగాధర్, పట్టణ అధ్యక్షుడు స్వామి, మాజీ ఎంపీటీసీ గెంటిల శ్యామ్‌సుందర్, మేకల అశోక్, రమేష్, సంతోష్, లక్ష్మీకాంత్, మహేష్, రాజన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.





ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ భారీగా చేరికలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్నాయని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం తనిషా గార్డెన్‌లో బీఆర్ఎస్‌లో జాయినింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దస్నాపూర్ కాలానికి చెందిన నీరటి ఉదయ్‌కిరణ్‌తో పాటు యువకులు, మహిళలు భారీగా పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాళీ కుక్కర్ కడుపు నింపదని, అమ్మ ఒడి, కడుపులో ఉన్న బిడ్డ తల్లి కడుపు నింపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు మరెక్కడా లేవని గుర్తు చేశారు. అన్ని సంఘాలు, కులాలు, మతాలు ఏకతాటిపై ఉండేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, పట్టణ అధ్యక్షులు అజయ్, బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు విజ్జగిరి నారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మహిళా అధ్యక్ష కార్యదర్శులు స్వరూపారాణి, బుడగం మమత, కరుణ, అశోక్ స్వామి పాల్గొన్నారు.

పత్తి, సోయా పంటల పరిశీలన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

గుడిహత్నూర్ మండలంలోని సితాగోంది, మల్కాపూర్ గ్రామాలలో కేవీకే ఆధ్వర్యంలో బుధవారం పత్తి, సోయా, కంది పంటలను డా.కె.రాజశేఖర్, డా.మోహన్‌దాస్, డా.ఎం సునీల్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంటలో కాండం తొలుచు, ఎండు తెగులు గమనించామని తెలిపారు. ఆకు ముడత నివారణకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇచ్చారు.

పొట్టంలొద్దిలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని చిచ్‌ధర్ ఖానాపూర్‌లోని (పొట్టంలొద్ది) గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బొమ్మెత సుభాష్, హెల్త్ అసిస్టెంట్ సత్యవతిచ, భగవాన్, కళ్యాణ్, గ్రామ సర్పంచ్ మెస్రం గంగారాం, ట్రైనింగ్ స్టూడెంట్స్ జాధవ్ జ్యోతి, జాడి మహేశ్వరి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మధ్యాహ్న భోజనం కార్మికులకు ప్రభుత్వం పెంచిన జీతాలు ఇస్తామని మాయ మాటలు చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె బుధవారంతో 8వ రోజుకు చేరుకుంది. పది నెలలుగా కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యాశాఖ అధికారి బిల్లులు వచ్చాయని చెబుతు నెలలు గడుస్తున్నా చెల్లించడం లేదన్నారు. వారం రోజుల నుండి సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పర్యాటక ప్రదేశాలను బాహ్య ప్రపంచానికి తెలియజేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను బాహ్య ప్రపంచానికి తెలియజేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం స్వీప్ కార్యక్రమాలలో భాగంగా జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళా ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహజ సిద్ధమైన అందాలు కలిగిన ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, మరో కాశ్మీర్‌గా జిల్లా పిలువబడుతుందని అన్నారు. కుంటాల, పొచ్చెర జలపాతాలు, జైనథ్ లక్ష్మి నారాయణ దేవాలయం, ఉట్నూర్ ఫోర్టు తదితర పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వాటిని బాహ్య ప్రపంచానికి తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. పర్యాటక రంగంతో ఎన్నో రాష్ట్రాలు అభివృద్ధి చెంతున్నాయని, జిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో వంద శాతం పోలింగ్ నమోదు చేసేందుకు విస్తృత అవగాహన కల్పిస్తూ స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ ప్రశంసా పత్రం, మెమొంటో, బహుమతులను అందించారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, డీఆర్‌డీఓ కిషన్, స్వీప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ

- మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే జోగు రామన్న, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. బుధవారం టిఎన్జీవోస్ భవనంలో ముస్లిం మహిళలకు ప్రభుత్వం అందజేసిన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇంతియాజ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంకు గానే భావించాయన్నారు, సంక్షేమానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని, తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ మైనారిటీలకు విద్య ఎంతో అవసరమని భావించి గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందిస్తూ పిల్లలకు చదువు నేర్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సదర్ కమిటీ నివేదికలను పక్కన పెట్టారని, సీఎం కేసీఆర్ వాటిని అమలు చేసేలా మైనార్టీల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పాలించిన ప్రభుత్వాలు మైనార్టీలకు ఏం చేశాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మైనార్టీలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో రూ.20కోట్లతో నాలుగు భవనాలు నిర్మాణ దశకు చేరుకున్నాయన్నారు. మసీదులు వాటి మౌలిక వసతులకు రూ.17కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ సభ్యుడు అత్తరుల్లా, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డిఎండబ్ల్యూఓ రమేష్ రాథోడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, మైనార్టీ నాయకులు, సాజిదొద్దీన్, అశోక్ స్వామి, జాహుర్ పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పరిశీలన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు సదరు సిబ్బందితో కలిసి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పనులు పూర్తి చేసేలా చూడాలని పేర్కొన్నారు.

పల్లెపల్లెకు బీజేపీ

నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రంలో బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు పటేల్ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు బిజెపి-గడపగడపకు మోహన్‌రావు కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు మద్యం మీద ఉన్న శ్రద్ధ విద్యా వైద్యం మీద లేకుండా పోయిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడితే విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వర్షాకాలంలో రోగులు ఆస్పత్రికి రావాలంటే ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యోగిత కమలేష్, అజయ్, లింగం పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఖోఖో క్రీడల ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14, 17 బాల, బాలికలకు ఖోఖో క్రీడల ఎంపిక పోటీలను స్థానిక గిరిజన క్రీడ పాఠశాలలో బుధవారం జీసీడీఓ శకుంతల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు క్రీడల్లో మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడల్లో జిల్లా నలుమూలల నుంచి 250 క్రీడాకారులు, 30 పిఈటీ, పీడీలు పాల్గొని క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సాంబశివరావు, గిరిజన క్రీడా అధికారి బండమీనారెడ్డి, ఏసీఎంఓ ఉద్ధవ్, ఏటీడీఓ క్షేత్రయ్య, క్రీడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కృష్ణారావు, పెటా ప్రెసిడెంట్ నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదన్, వెంకటేష్, జయశ్రీ, శారద, గుండం లక్ష్మణ్, ఈ సత్యనారాయణ, ఖోఖో కోచ్ తిరుమల్, అథ్లెటిక్ కోచ్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జన్నారం



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ గంగాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ పోచయ్య అన్నారు. బుధవారం మండలంలోని కలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గిరిజన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పద్మ, రాజేశ్వరి, భూమక్క పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల ఓదేలు డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమ్మె శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఆశా వర్కర్లు తమ సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం ఓదేలు మాట్లాడుతూ శ్రమ దోపిడీకి గురవుతున్న ఆశా వర్కర్లకు కనీసం ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేదని, పారితోషికంగా రూ. 18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పలు రంగాల కార్మికులు వారి న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొండి పట్టుదలకు పోయి సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, ఆశ వర్కర్లు పంచశీల, భాగ్య, గౌరుబాయి, మాధవి, సుమలత, సురేఖ, శకుంతల, పద్మ, జల్పన పాల్గొన్నారు.

బెజ్జూర్ : జీతం చారెడు విధులు బారెడు అన్నట్టు పెరుగుతున్న ధరలకు దినదిన గండంగా మారిన ఆశావర్కర్ల జీవనం ప్రభుత్వానికి గొడ్డు చాకిరి చేసేందుకేనా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న ఆశావర్కర్ల సమ్మె మూడో రోజు కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశావర్కర్లు ప్రజా నేస్తాలని గ్రామీణ, పట్టణ ప్రజల ఆరోగ్యానికి మూల స్తంభాలుగా నిలుస్తున్న ఆశావర్కర్లకు ఉద్యోగభద్రత, జీవన ప్రమాణాల నాణ్యత, కొరబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సునీత, సరోజ, రాజేశ్వరి, విమల, భాగ్య, రజిత పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సమస్యలు సమస్యలు పరిష్కరించాలని బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. 17వ రోజు అంగన్‌వాడీల నిరసనలో భాగంగా ఆశా కార్యకర్తలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉమాదేవి, అర్చన, విమల, రాధిక, సంధ్య, జ్యోతి, శాంత, ఆశా కార్యకర్తలు కవిత, పద్మ, శోభ, విజయలక్ష్మి, శ్యామల, లలిత పాల్గొన్నారు.

దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్తు అందించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 342 ప్రకారం ప్రతి దళిత కుటుంబానికి 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాగజ్‌నగర్ రూరల్ ఏఈ జగన్మోహన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ పెట్టుబడిదారులకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్న ప్రభుత్వం, ఇల్లు లేని నిరుపేద దళిత కుటుంబాలకు మాత్రం 101 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల సర్టిఫికెట్‌లు అందచేయడం లేదనే సాకుతో విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం లేదని అన్నారు. ఈ జీఓ అమలు చేస్తూనే, దీనిని 101 యూనిట్ల నుండి 300 యూనిట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డొంగ్రి మహేశ్వర్, నాయకులు రత్నం రాజు, డొంగ్రి విలాస్, ఉప్రె సోమేశ్వర్, జాడి సుధాకర్ పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ



నవతెలంగాణ-దహెగాం

మండలంలోని చిన్నరాస్పెల్లి వినాయక మండపం వద్ద నిమజ్జనం సందర్భంగా బుధవారం ఎంపీపీ కంబగోని సులోచన సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ హారతులతో వచ్చిన 216 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక మండపం వద్దకు వచ్చిన మహిళలను పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పీజీ హెచ్‌ఎంలకు సన్మానం

నవతెలంగాణ-కౌటాల

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్‌లోని ఉపాధ్యాయులందరు కలిసి బదిలీపై వెళ్లిన పీజీ హెచ్‌ఎం హన్మంతు, నూతనంగా వచ్చిన జీ నానాజీకి బుధవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాందేవ్, ఎస్‌సీఆర్‌పీ ఎం పోచానీ, సీఆర్‌పీ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

నవతెలంగాణ-వాంకిడి



వాంకిడిలో నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మండలంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ అజయ్‌కుమార్, సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మండలకేంద్రంలో పుట్టడం వాంకిడి ప్రజల అదృష్టమని, కొండా లక్ష్మణ్ బాపూజీ బ్రతికున్నంతకాలం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, తన చివరి క్షణం వరకు కూడా తెలంగాణ కోసమే పోరాడారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బండె తుకారాం, సంస్థ చైర్మన్ అవినాష్, వైస్ చైర్మన్ అశోక్, జనరల్ సెక్రటరీ దౌలత్, నాయకులు విలాస్, సునీల్, వినోద్, చక్రపాణి, సంస్థ సభ్యులు అరుణ్, రోహిదాస్ పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండలకేంద్రంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన మార్గదర్శకంలో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం మండల అధ్యక్షుడు సామల తిరుపతి, పద్మశాలి సంఘం నాయకులు కనుకుట్ల వెంకటేశ్, పర్శ గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తస్లీమా పర్వీనా, ఉప సర్పంచ్ తోట మహేష్, గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు ఆసిఫ్ హుస్సేన్, మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్ హుస్సేన్, వార్డుసభ్యులు ఇఫ్తుత్ హుస్సేన్, మోవింద్, సంతోష్, ప్రసాద్ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో నివాళ్లు అర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, కలెక్టర్ హేమంత్

ఆసిఫాబాద్ : తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలల్లో బాపూజీ ముఖ్యుడని కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మితో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో తెలంగాణ సాధనకు కృషి చేశారని అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ విద్యావేత్తగా అందరూ చదువుకోవాలని పోరాడాలని, బాపూజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతులకు అభివద్ధి శాఖ ఇన్చార్జి అధికారి రమాదేవి, పద్మశాలి కుల సంఘం నాయకులు గాదాసు మల్లయ్య, దాసరి మల్లయ్య, గుండ శంకర్, నల్ల కనకయ్య, సాముల రాజయ్య, కోమలపల్లి లింగయ్య, అశోక్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవాధ్యక్షులు గడదాసు నారాయణ, బూర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఈఓ కృష్ణమూర్తి

అంగన్‌వాడీ సమ్మె శిబిరం సందర్శన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

అదే విధంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని కూడా అంబాల ఓదేలు సందర్శించారు. గత 17 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. వారి డిమాండ్లను పరిష్కరించి అంగన్‌వాడీల సమ్మెను విరమింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రాజెక్టు అధ్యక్షురాలు వినోద, కార్యదర్శి అరుణ, అంగన్‌వాడీలు సరస్వతి, జయమండల్, సుమిత్ర, రజిత, కుమారి, కృష్ణవేణి పాల్గొన్నారు.



దహెగాం మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

దహెగాం : అంగన్‌వాడీల సమస్యలను పట్టించుకోకుంటే మహిళలుగా తమ సత్తా ఏమిటో చూపిస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వజ్రమ్మ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని 17వ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను గౌరవిస్తామని చెప్పుకొనే ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలను, వారి సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో తమ బలమేంటో చూపిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయ, లక్ష్మి, మమత, రూప పాల్గొన్నారు.

5న హైదరాబాద్‌లో జీపీ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, అక్టోబర్ 5న హైదరాబాదులో ధర్నా నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మోరేశ్వర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ హేమంత్ బొర్కాడేను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత 33 రోజులపాటు సమ్మె చేయగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడం లేదన్నారు. జీఓ నెంబర్ 51ను సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమండ్లను పెడచెవిన పెట్టడంతో మళ్లీ ధర్నా నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో సమ్మె చేస్తామని తెలిపారు. అక్టోబర్ 5న హైదరాబాదులో జరిగే ధర్నా కార్యక్రమంలో జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోరేశ్వర్, శ్రీకాంత్, మాట్ల రాజు, కైలాస్, దుర్గ ప్రసాద్, సోనే రావు, అనిల్ పాల్గొన్నారు.

మృతుడి వివరాలు లభ్యం

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని ఐనం గ్రామ సమీపంలోని పెద్దవాగులో శనివారం లభించిన గుర్తు తెలియని మృతదేహం వివరాలు లభ్యమైనట్టు ఎస్సై సనత్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్‌కు చెందిన అజ్గర్ హుస్సేన్‌గా మృతదేహాన్ని గుర్తించినట్టు పేర్కొన్నారు. ఈ నెల 21న ఇంటిలో నుండి వెళ్లిపోయి ఇంటికి తిరిగి రాకపోవడంతో బుధవారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. దీంతో ఇదివరకే గుర్తుతెలియని మృతదేహం లభించిందని పోలీఉలు వారికి వివరించారు. కుటుంబ సభ్యులు పోలీసులు చూపిన ఆదారాల మేరకు ఆ మృతదేహం ఆనవాళ్లు బట్టలు, ఆధారంగా కుటుంబసభ్యులు గుర్తించడంతో మృతదేహాన్ని అప్పగించినట్టు ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం



ఆసిఫాబాద్‌లో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

నవతెలంగాణ-బెజ్జూర్

భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రంగనాయక ఆలయం, ఎలుకపెల్లి ఆంజనేయ స్వామి ఆలయం, ఎస్సీకాలనీ, గోల్కొండలో ఏర్పాటుచేసిన గణనాథులకు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రగా భాజాభజంత్రీలతో నిమజ్జనం చేపట్టారు. రంగనాయక ఆలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దర్శించుకున్నారు. పుల్లూరి అంజలీదేవి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోంద్రా జగ్గాగౌడ్, డోకె వెంకన్న, పుల్లూరి సతీష్, కోంద్ర నరేందర్‌గౌడ్, తంగడిపెల్లి మహేష్, జావీద్ అలీ పాల్గొనారు.



ఆసిఫాబాద్‌లో లడ్డు వేలంపాట

గణనాథుడిని దర్శించుకున్న ఆర్ఎస్‌పీ

మండలకేంద్రంలోని రంగనాయక ఆలయంలో ఏర్పాటుచేసి గణనాథుడిని బుధవారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దర్శించుకున్నారు. అనంతరం గణేష్ ఉత్సవాల కోసం విరాళాన్ని అందజేశారు. ఆయన వెంట బీఎస్పీ నాయకులు సూర్ల ఇస్తారి ఉన్నారు.

ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలోని పలు వినాయక నిమజ్జనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వాసవి పాఠశాల, సరస్వతి శిశు మందిర్, మెయిన్ రోడ్ వినాయకుల నిమజ్జన శోభయాత్ర ప్రశాంతంగా సాగింది. శారద గణేష్ మండలి బాపు నగర్ మండలి నిర్వాహకులు నిమజ్జనంలో కూడా ప్రత్యేకతను చాటుకున్నారు. మండలి వద్ద వినాయకుడికి వేసి తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న కరెన్సీ నోట్ల దండ వేలం పాటలో రూ.26000కు సొంతం చేసుకున్నారు. లడ్డును వేలం పాటలో పుల్లూరి సంతోష్ రూ.14000కు సొంతం చేసుకున్నారు. మహిళలు నిర్వాణ కమిటీ సభ్యులు ప్రత్యేక దుస్తులు ధరించి కోలాటాలు, నృత్యాల మధ్య నిమజ్జన వేడుకలు నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త సోనేరావు, సిర్పూర్ యు జెడ్పిటిసి అరుణ, యువ నాయకుడు కోవ సాయినాథ్ పాల్గొన్నారు.

దహెగాం : మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నిజ్జనం క్రతువు బుధవారం ఘనంగా ముగిసింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా వినాయక మండపాల వద్ద చివరి రోజు ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాజీగూడెం గ్రామంలో సదువుల శంకరయ్య రూ.17,516తో లడ్డూ చేజిక్కించుకోగా అదే గ్రామంలో కలశాన్ని పోతరాజుల రమేష్ రూ.7816తో చేజిక్కించుకున్నారు. అలాగే బీబ్రా గ్రామంలో లడ్డూను బండ రమేష్ రూ.ఐదు వేలకు దక్కించుకున్నారు. మండలకేంద్రంలో సాయి గణేష్ మండలి వద్ద నిర్వహించిన లక్కీ డ్రాలో కల్వాడ గ్రామానికి చెందిన గుండ గణేష్‌కు హెచ్‌ఎం డీలక్స్ బండి లక్కీ ద్వారా చేజిక్కించుకున్నారు. అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఆసిఫాబాద్‌లో



దహెగాంలో శోభాయాత్ర

ఎమ్మెల్సీ కవితను కలిసిన టీబీజీకేస్ నాయకులు

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణి కార్మికులకు 2022-23 సంవత్సరానికి గాను 32 శాతం లాభాల వాటాను ప్రకటించినందుకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవాధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను బుధవారం టీబీజీకేఎస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకే ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగర్ల మల్లయ్య, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కార్యకర్తలు వెంకట్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-వేమనపల్లి



మండల కేంద్రంలోని వేమన యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోళి వేణుమాధవ్ రావు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన లక్షెట్టిపేట జట్టుకు రూ.15,000, ద్వితీయ బహుమతి వేమనపల్లి జట్టుకు రూ.10,000 బహుమతిని స్థానిక సర్పంచ్ కుబిడే మధుకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేశం, సుంపుటం సర్పంచ్ కొండగొర్ల బాపు, మాజీ ఎంపీపీ కుర్రు వెంకటేశం, మండల నాయకులు పురాణం లక్ష్మీ కాంత్, చిగురాల లక్ష్మణ్, కుర్రు ఆంజనేయులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ముస్తర్ పాషా వర్ధంతి



నవతెలంగాణ-చెన్నూర్

పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం ఎదుట బుధవారం ముస్తర్ పాషా వర్ధంతిని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపినాథ్ ఆధ్వర్యంలో ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ ముస్తర్ పాషన్న విద్యార్థి దశ నుండే ఐఎఫ్టీయూ కార్మిక సంఘానికి జాతీయ స్థాయిలో పనిచేశారని, కార్మిక క్షేత్రాలనే పాఠశాలలుగా, కార్మికులనే పాఠ్యాంశాలుగా నిరంతర అధ్యాయనం చేయడం ద్వారనే శ్రామికవర్గ దృక్పథాన్ని అలవర్చుకోగలుగుతామని కార్మిక వర్గానికి చాటిచెప్పినవాడని కొనియాడారు. విప్లవ కార్మికోద్యమంలో తలెత్తిన ఆర్థిక వాదం, అవకాశవాదం, రివిజినిస్ట్ ఆలోచనలకు వ్యతిరేకంగా రాజిలేని పోరాటాన్ని సాగించి, సరైన విప్లవ కార్మికోద్యమాన్ని నిలబెట్టడానికి కృషి చేసినవాడని కొనియాడారు. తన ఉద్యమ ప్రస్థానంలో రాజ్య హింసకు గురయ్యాడని, ప్రత్యర్థుల దాడులను ఎదుర్కొన్నాడని, జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు. శ్రామికోద్యమమే ఊపిరిగా పోరాటమే శ్వాసగా సాగిన ముస్తర్ పాషన్న మన మధ్యలేకపోవడం కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మాసాని రమేష్, పివైఎల్ మండల కార్యదర్శి టి వేంకటేష్, ఆదిల్, స్వామి పాల్గొన్నారు.

'యూరియా కోసం ఆందోళన వద్దు'

నవతెలంగాణ-తాండూర్

రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని బెల్లంపల్లి ఏడీఏ సురేఖ తెలిపారు. బుధవారం వ్యవసాయ అధికారి కిరణ్మతో కలిసి మండలంలోని సహకార సంఘం గోదాములను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లను బిల్లు పుస్తకాలను పరిశీలించారు. ప్రస్తుతం మండలంలోని ప్రయివేటు దుకాణాలలో తొమ్మిది టన్నుల యూరియా నిల్వ ఉందని తెలిపారు. రాబోయే రెండు రోజులలో 30 టన్నుల యూరియా సొసైటీ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. యూరియా కోసం ఇక ముందు కూడా రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. అధిక మోతాదులో యూరియా వాడకం వల్ల పురుగుల ఉధృతి పెరుగుతుందని సూచించారు. రైతులు ద్రవ రూపంలోని నానో యూరియా వాడాలని సూచించారు. ద్రవ రూపంలో ఉండే ఈ నానో యూరియా ఎకరానికి 500 మిల్లీలీటర్లు వాడడం ద్వారా సమానమైన ఫలితాన్ని పొందవచ్చునని తెలిపారు.

సమ్మె కాలం ఒప్పందాలు అమలు చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

గత ఏడాది సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ల సమ్మె కాలంలో యాజమాన్యం కార్మిక సంఘాలతో జరిగిన ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, సహాయ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ మాట్లాడుతూ గతంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ సమ్మె కాలంలో యాజమాన్యం కార్మిక సంఘాలతో జరిగిన ఒప్పందాలను సంవత్సర కాలం గడుపుతున్న యాజమాన్యం వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. సమ్మె కాలంలో జరిగిన ఒప్పందాలను వెంటనే యాజమాన్యం అమలు చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, కార్మికులను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల గుర్తించాలని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల 7వ తేదీలోపు కార్మికులందరికీ జీతాలు చెల్లించాలని కోరారు. కార్మికులు చేసే పనిని బట్టి వేతనాలు చెల్లించాలని ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కోరుతున్నారు. బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన నాయకులు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న వారితో పాటు సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల్లో నివసిస్తున్న వారికి సంస్థ పరంగా అందుబాటులో వైద్య సేవలందించాలని కోరారు. అదేవిధంగా ప్రధానంగా విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెంపు, సంస్థ లాభాల్లో 10 శాతం వాట విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్‌సీరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపెల్లి బాబురావు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాదవ్, అధికారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జేవీ దత్తాత్రేయులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసి సర్పంచ్ సపాట్ శంకర్

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని సోమగూడెం(కే) సర్పంచ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు సపాట్ శంకర్ మంగళవారం రాత్రి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సర్పంచుల సమస్యలతో పాటు చిన్న గ్రామ పంచాయతీల సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్



నస్పూర్ : కలెక్టరేట్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్‌తో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో జన్మించారని, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో పాలు పంచుకోవడంతో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, అధ్యక్షులు గాదాసు బాపు, వివిధ వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ



కాసిపేట : పాఠశాలలో జయంతి వేడుకలు

జయంతిని బుధవారం సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు దామోదర్, ఉపాధ్యాయులు అంజాద్ పాషా, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి, ఉపాధ్యక్షుడు అక్క పెల్లి సమ్మయ్య, సహాయ కార్యదర్శి వేముల అశోక్, స్టీరింగ్ కమిటీ సభ్యులు సాంబరి వెంకటస్వామి, పరికిపండ్ల రాజు, చిదురాల రాజేందర్ పాల్గొన్నారు.

జన్నారం : తెలంగాణ పోరాట యోధుడు, పద్మశాలి ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు చెటుపల్లి గంగయ్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాలిన మధు, చెటుపల్లి సత్యం, ఆడెపు లక్ష్మీనారాయణ, చెటుపల్లి కృష్ణ, భాస్కర్, వీరయ్య, సాట్ల తిరుపతి, రమేష్, నరేందర్, చెట్టుపెల్లి సత్యం, చెట్టుపెల్లి రాజన్న, చెట్పల్లి లచ్చన్న, చెట్పల్లి భూమయ్య, వాసాల నరేష్, మాసం రవికిరణ్, మంచాల సారంగపాణి, కందుల రమేష్, మోర మల్లేష్, రాజేశం, గోనె తిరుపతి, అంజన్న, లసెట్టి రాజన్న, చెట్పల్లి మోహన్, సందీప్, హరికృష్ణ పాల్గొన్నారు.

గంజాయి నిందితుల అరెస్ట్

- 465 కిలోల గంజాయి, ట్రాక్టర్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ రెమా రాజేశ్వరి

నవతెలంగాణ-నస్పూర్




విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న రామగుండం సీపీ రెమా రాజేశ్వరి

అక్రమంగా ఒడిశా నుండి మహారాష్ట్రకు తరలిస్తున్న 465 కిలోల గంజాయిని శ్రీరాంపూర్ పోలీసులు స్వాధీనం చేసుకోగా, నిందితులను అరెస్టు చేసినట్లు రామగుండం కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ 23న శ్రీరాంపూర్ ఎస్సై రాజేష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తుండగా, జీఎం కార్యాలయం సమీపంలో నెంబర్ ప్లేట్ లేని ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ రోడ్డుపై పడి ఉండడాన్ని గమనించి, తన సిబ్బందితో స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. రెండు రోజులుగా ట్రాక్టర్ కోసం ఎవరు రాకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు సెప్టెంబర్ 25వ తేదీన ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు కనిపించినట్లు పేర్కొన్నారు. పంచనామా నిర్వహించి, సుమారు 465 కిలోల బరువున్న గంజాయి (విలువ సుమారు రూ.93లక్షలు) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్‌లో లభించిన ఆధార్ కార్డ్, ఫిల్లింగ్ స్టేషన్ చిట్టీల ఆధారాలతో రామగుండం టాస్క్ ఫోర్స్, శ్రీరాంపూర్ సర్కిల్ అధికారులతో రెండు బృందాలుగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నిందితులు ఒడిస్సా లోని మల్కన్గిరి జిల్లా బలిమెలకు చెందిన వ్యక్తులుగా గుర్తించి చిత్రసేన్ క్రిసాని (ట్రాక్టర్ యజమాని), జగబందు (చిత్రాసేన్ సోదరుడు) అరెస్టు చేయగా నేరం చేసినట్లు అంగీకరించారని తెలిపారు. ఈశ్వర్, గురు సూచనల మేరకే గంజాయి తరలిస్తున్నట్లు, మంచిర్యాల జిల్లాలో ట్రాక్టర్ ఆగిపోవడంతో వారి స్వగ్రామానానికి వెళ్లినట్లు నిందితులు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులందరూ ఎక్కువ డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో సరిహద్దు రాష్ట్రాలకు గంజాయిని తరలించి, విక్రయించి సొమ్ము చేతికొనేందుకు పతకం వేశారని పేర్కొన్నారు. పోలీసులకు ఎలాంటి అనుమానం రాకుండా సిమెంట్ ఇటుకల కింద గంజాయిని దాచి రవాణా చేసేవారని, గతంలోనూ మహారాష్ట్రకు గంజాయిని రవాణా చేసినట్లు అంగీకరించారని పేర్కొన్నారు. నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతున్నట్లు కమిషనర్ తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన మంచిర్యాల డీసీపీ రామ్నాథ్ కేకన్, జైపూర్ ఏసీపీ మోహన్, సీఐ సుధాకర్ (టాస్క్ ఫోర్స్), శ్రీరాంపూర్ సీఐ రమేష్ బాబు, ఎస్సైలు ప్రసాద్, ఉపేందర్, రాజేష్, రాజా వర్ధన్ పీసీలు మల్లేష్, సతీష్‌లను కమిషనర్ అభినందించారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం

నవతెలంగాణ-తాండూర్



తాండూరు మండలంలో బుధవారం గణేష్ నిమజ్జనం ఘనంగా జరిగింది వాయిద్యాలతో కోలాటం బృంద నృత్యాలతో గ్రామ గ్రామాన గణేష్ శోభయాత్ర సాగింది. తాండూర్, బోయపల్లి ద్వారకాపు, మాదారం, అచలాపుర్, రేచని గ్రామాలలో లడ్డు వేలం పాట నిర్వహించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

కాసిపేట : మండలంలో బుధవారం ఘనంగా వినాయక నిజ్జనం నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయా గ్రామాల్లో, కాలనీల్లో గణనాధుడి శోభయాత్ర నిర్వహించారు. ముత్యంపల్లిలో సరస్వతి యూత్ గణేశ్ మండలి వద్ద వార్డు సభ్యురాలు ఏల్పుల గంగ బుచ్చయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహమతులు ప్రధానం చేశారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో గంగ బుచ్చయ్యకు సన్మానం చేశారు. ముత్యంపల్లిలోని శ్రీ శివ సాయి గణేశ్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో అత్యధికంగా రూ.81016లకు లడ్డూను పుట్ట శేఖర్ దక్కించుకున్నారు. సోమగూడెం ఎన్టీఆర్ కాలనీలో నిర్వహించిన గణేశ్ లడ్డూ లక్కీ డ్రాలో సర్పంచ్ సపాట్ శంకర్ లడ్డూ అందుకున్నారు.

రామకృష్ణాపూర్ : పట్టణంలో స్థానిక రాజీవ్ చౌక్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జ శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొదటగా కొబ్బరికాయ కొట్టి శోభ యాత్ర ను ప్రారంభించారు. పట్టణంలో నెలకొల్పిన గణపతులను నవరాత్రులు ముగుంచుకొని ఉత్సవ కమిటీ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి నిజ్జనానికి సాగనప్పారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జన్నారం : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామల్లో బుధవారం గణేష్ నిజ్జనం ప్రశాంతంగా ముగిసింది. తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న ఘననాధుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. ఆర్య వైశ్య సంఘం, వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి ఉత్సవ కమిటీ సహకారంతో గణేష్ నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని రెండవ వార్డు సభ్యుడు జాజాల లతా శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నిమజ్జనానికి స్థానిక ఎస్సై బందోబస్తు నిర్వహించారు. చింతగూడలో వైస్ ఎంపీపీ సుతార్ వినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ ని సమీప గోదావరిలో నిమజ్జనం చేశారు.



జన్నారంలో...



రామకృష్ణాపూర్‌లో...



కాసిపేటలో...

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-భీమారం



మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన జలంపల్లి రాజేశ్వరి(43) మనస్థాంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక ఎస్సై రాజవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజేశ్వరికి చాలా ఏండ్ల క్రితమే భర్త దూరమై తల్లిందండ్రుల ఇంట్లోనే ఉంటు, కూలీ పనులు చేసుకుంటు జీవిస్తోంది. ఆమెకు ఇద్దరి కూతుళ్ళు ఉండగా చాలా కాలం క్రితమే పెద్ద కూతురుకు వివాహం అయ్యింది. చిన్న కూతురుకు కూడా ఈ మధ్యే వివాహం చేసింది. ఇదే క్రమంలో సోమవారం ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మ హత్యకు పాల్పడింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. గత రెండు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి తండ్రి సుందిళ్ళ శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతిగా రుజువైంది : టీబీజీకేఎస్



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో 32 శాతం కార్మికులకు చెల్లించేందకు నిర్ణయం తీసుకున్న సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి అని మరోసారి నిరూపనైందని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొన్నారు. ఇందారం ఓపన్‌కాస్ట్ గని పిట్ కార్యదర్శి రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏరియా ఆర్గనైజర్ జగదీశ్వర్‌రెడ్డి బుధవారం బోనస్ చెల్లింపు నిర్ణయాన్ని స్వాగతిస్తూ సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, యూనియన్ అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి లాభాల్లో 32 శాతం బోనస్ పెంచి ఇవ్వడాన్ని కార్మికులకు సంతోషాన్ని కల్గించిందని, బోనస్ చెల్లింపు ప్రకటనతో కార్మికుల కుటుంబాల్లో సంతోషం వెల్లువిరిసిందని నాయకుడు జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గని కార్మికులతో కలిసి టీబీజీకేస్ నాయకులు టపాసులు పెల్చడంతో పాటు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం మల్లన్న, టీబీజీకేఎస్ నాయకులు, గని కార్మికులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పొరపాట్లకు తావివ్వొద్దు

- పరిశీలకులు అహ్మద్ నదీమ్



నవతెలంగాణ-నస్పూర్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రెండవ ఓటరు జాబితాలో పొరపాట్లకు తావివ్వకూడదని కార్మిక శాఖ కమిషనర్, ఓటరు జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, సబావత్ మోతిలాల్‌లతో కలిసి జూలై 15 నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ కమిషనర్, ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించాలని, నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులు, ఫిర్యాదులు, అభ్యంతరాలను ఈ నెల 28వ తేదీన పరిష్కరించి అక్టోబర్ 1వ తేదీన తుది ప్రచురణ కొరకు భారత ఎన్నికల సంఘం అనుమతి పొందాలని, అక్టోబర్ 4వ తేదీన తుది జాబితా ప్రచురించాలని తెలిపారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లను జాబితాలో ప్రత్యేక మార్కింగ్ ద్వారా గుర్తించాలని, పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎపిక్ కార్డుల ప్రింటింగ్, కాల్ సెంటర్ 1950 నిర్వహణపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి జాడి రాజేశ్వర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, చెన్నూర్ రిటర్నింగ్ అధికారి దత్తు, ఎన్నికల తహసీల్దార్లు సునీల్ దేశ్ పాండే, శ్రీనివాస్, చెన్నూర్, మంచిర్యాల, బెల్లంపల్లి తహసీల్దార్లు పాల్గొన్నారు.

పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలి

నవతెలంగాణ-మందమర్రి



పర్సనల్ డిపార్ట్‌మెంట్ పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని మందమర్రి జీఎం మనోహర్ అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జీఎం మనోహర్ అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఏరియా లోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఎం మాట్లాడుతూ పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లోని అన్ని విభాగాలలోని పనులు పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, కేకే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ఆర్కెపి ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, శాంతిఖని ఏజెంట్ విజయ్ ప్రసాద్, కెకె గ్రూప్ ఏజెంట్ రామదాసు, డీజీఎంఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్, గనుల మేనేజర్లు, డీవై పీఎం, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-కుభీర్



అగ్నివీర్ ఫలితాల్లో స్థానం దక్కించుకున్న కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులను బుధవారం ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. సిరిపెల్లికి చెందిన రవితేజ, సతీష్, పార్డి(బి)కి చెందిన రాజేష్, క్రాంతి కుమార్, పల్సితండాకు చెందిన రాజేష్, దార్‌కుభీర్‌కు చెందిన శ్రీకాంత్ అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. వీరిని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంపత్, పండరి, లింగన్న పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-రెబ్బెన



మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో బుధవారం సాయంత్రం విద్యుత్ షాక్‌తో ముల్కల జ్యోతి(28) మృతి చెందింది. ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..జ్యోతి సాయంత్రం సమయంలో బట్టలు ఉతికి ఆరేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. అన్న శ్రీనివాస్ సమాచారం మేరకు సీఐ అల్లం నరేందర్, విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

పంట చేలను పరిశీలించిన ఇన్సూరెన్స్ సిబ్బంది

నవతెలంగాణ-బాసర

రైతులు సాగు చేసిన పంటలను బుధవారం వింగ్ ష్యూర్ టెక్నాలజీ ఇన్ పిన్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు బుధవారం పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న పత్తి, సోయా తదితర పంటలను పరిశీలించి పెరుగుదల, తెగుళ్ల నివారణ గురించి రైతులకు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణరావు, రైతులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సర్పంచ్ భూమిపూజ



నవతెలంగాణ-కడెం

మండలంలోని లింగాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు సర్పంచ్ ఆకుల బాలవ్వ లచ్చన బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గోదావరి పుష్కర ఘాట్ వరకు సీసీ రోడ్ నిర్మాణానికి రూ.40లక్షలు, మురుగు కాల్వల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సరళాదేవి, ఉప సర్పంచ్ రంజిత్, పంచాయతీ సెక్రెటరీ మౌనిక, రాజేశ్వర్ ఒడ్డి, నారాయణ, లక్ష్మి, సుభాష్, జ్యోతి, రాజేశ్వర్, నరేష్, రమేష్, నారాయణ, భారతి పాల్గొన్నారు.

పల్ల రాజేశ్వర్‌రెడ్డికి సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

సమగ్ర శిక్ష ఉద్యోగులు తమకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కోరుతూ హైదరాబాద్‌లో బుధవారం ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సమ్మె కాలపు వేతనం చెల్లింపులు గురించి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 29న క్యాబినెట్ సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు చర్చించేలా చూడాలని ఉద్యోగులు కోరారు.

బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో బుధవారం సాయంత్రం ధర్మారావుపేట, కొనూర్, తాటిగూడ, కొండాపూర్ యాప, లంబడితండా(డి)కు చెందిన మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 ఏళ్లుగా మంచిర్యాల నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు కాసిపేట మండలంలో కూడా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ప్రకటించిందని, అందులో ముఖ్యంగా మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణం, అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్, రాష్ట్రంలో ప్రతి మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఖర్చులకు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ వేముల కృష్ణ, ధర్మారావుపేట ఎంపిటిసి పార్వతి మల్లేష్, సీనియర్ నాయకులు ఏనుగు జనార్ధన్‌రెడ్డి, జాడి శంకర్, ప్రభాత్‌రావు, మైనారిటీ సెల్ నాయకులు షాకీర్, సీనియర్ ఆదివాసీ నాయకులు కనకరాజు, గెడం సితారం, ఖలీమ్, ఉడుతల రాజన్న, మహేశ్, పోలు, చంద్రయ్య పాల్గొన్నారు.

పట్టపగలే పుస్తెలతాడు దొంగతనం

నవతెలంగాణ-భీమారం

పట్ట పగలే మెడలో పుస్తెల తాడు దొంగతనం జరిగిన ఘటన మండల కేంద్రంలోని పోటువాడలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలో కొత్తపెల్లి ముకుందరెడ్డి-సుజాత(పోశక్క) వృద్ధ దంపతులు ఉంటున్నారు. భర్త ముకుందరెడ్డి పొలం పనులకు వెళ్లగా భార్య సుజాత ఒక్కరే ఉన్నారు. గుర్తు తెలియని వ్యక్తి సుజాత కిరాణం దుకాణంలో సామాను తీసుకొని వెళ్తున్నట్లు గమనించి ఆమెను వెంబడించాడు. గ్యాస్ స్టౌవ్ రిపేర్ చేస్తామంటూ ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఎవరూ లేరని గమనించి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కొని పారిపోయాడు.

ఘనంగా గణపయ్య శోభాయాత్ర



నవతెలంగాణ-దస్తురాబాద్

మండలంలోని మున్యాల గ్రామంలో బుధవారం హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపయ్య శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి శోభయాత్రను ప్రారంభించారు. వివిధ వేషధారణలో, డప్పుల చప్పులతో, సన్నాయి వాయిద్యాలతో గ్రామంలోని వీధుల గుండా శోబయాత్ర సాగింది. అటూ మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట్, గుడి సీరియల్, పెరిక పల్లె, దస్తరబాలలో గణపయ్య శోభయాత్రలు అత్యంత వైభవంగా సాగాయి.

అంగన్‌వాడీ జేఏసీతో చర్చలు జరపాలి



నవతెలంగాణ-తలమడుగు

అంగన్‌వాడీల సమస్యల పరిష్కరం ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలు జరపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె బుధవారం 17వ రోజుకోగా... ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రాల్లో చిన్నారుల, గర్భిణీలకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. ఉద్యోగభద్రతో పాటు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలన్నారు. అప్పటి వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. అదే విధంగా నాయకులు, అంగన్‌వాడీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే .సునీత, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, నాయకులు కళావతి, అనసూయ, మంజుల, రమణ, వెంకటమ్మ గంగమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సారంగాపూర్: సమస్యల పరిష్కరం కోసం అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో వంటవార్పు చేసి సహపంక్తి భోజనం చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వనజ, భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ ఎన్నో ఎండ్లకు పైగా పని చేస్తున్న ఉద్యోగ భద్రత, పనికి దగ్గ వేతనం లేదన్నారు. ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆసిఫాబాద్ : తమ డిమాండ్ల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరసన దీక్ష 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ముట్టడి కార్యక్రమం చేపట్టిన వారిని తొలగిస్తామని బెదిరించడం సరైన విధానం కాదన్నారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ వనిత, ధనలక్ష్మి, మంజుల, భార్గవి, రమ, పద్మ, సునీత, సులోచన పాల్గొన్నారు.





పారిశుధ్య కార్మికులందరికీ ప్రత్యేక వైద్య పరీక్షలు

- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్‌తివారి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ఇందులో భాగంగా ప్రతి వారం వారికి ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సఫాయి మిత్ర ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వారికి ప్రతి వారం వైద్యపరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నౌగాంబస్తీలోని ఆరోగ్యం కేంద్రాన్ని కూడా ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, పర్యావరణ అధికారి డి ప్రణీల్‌కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎం శంకర్, బి శ్రీనివాస్, పలు వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దళితబంధు లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

దళితబంధ లబ్దిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ధనవంతులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు దళితబంధు యూనిట్లు ఇస్తున్నారని విమర్శించారు. అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఏ ఒక్క గ్రామంలో కూడా గ్రామ సభలు నిర్వహించలేదన్నారు. ఏ ఒక్కరి నుండి దరఖాస్తు తీసుకోలేదని తెలిపారు. పుస్పూర్‌లో 8మంది పేర్లు ఎంపిక చేశారని, ఇందులో ధనవంతుల పేర్లు పెట్టారని గ్రామ దళితులు ఈ సందర్భంగా తెలిపారు. వెంటనే ఆ పేర్లను రద్దు చేసి పేదల పేర్లను ఎంపిక చేసి లాటరీ ద్వారా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దీంతో దరఖాస్తుల పరిశీలనకు అధికారులను పంపించి గ్రామసభ నిర్వహిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) డివిజన్ కమిటీ సభ్యులు ఫసీఉద్దీన్, ప్రసాద్, పుస్పూర్ గ్రామ దళిత నాయకులు లక్ష్మణ్, గైని దత్తు, బండి రవి, నవీన్, దత్తు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్యకర ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అక్టోబర్ నెలలో ప్రకటించే ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా హెల్తీ ఓటరు జాబితా ప్రకటనకు రాజకీయ పార్టీలు తమ సహకారం అందించాలని ఆర్డీఓ స్రవంతి కోరారు. బుధవారం తన చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు దరఖాస్తుల గురించి వారికి వివరించారు. నియోజకవర్గంలో ఫారం -6 ద్వారా 9479, ఫారం -7 ద్వారా 5525, ఫారం-8 ద్వారా 5246 దరఖాస్తులు వచ్చాయన్నారు. మొత్తం 20250 రాక వాటిని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఆన్‌లైన్‌లో పొందుపరిచడం జరిగిందన్నారు. అనంతరం రాజకీయ పార్టీల నాయకులు సలహాలు సూచనలు ఇచ్చారు. ఇందులో రాజకీయ పార్టీల నాయకులు రాథోడ్ సుభాష్, శివకుమార్, బండి దత్తాత్రి, నగేష్, ప్రశాంత్, నియోజకవర్గ తహసీల్దార్లు పాల్గొన్నారు.

1న మాల సంఘ భవనం ప్రారంభం



నవతెలంగాణ-తలమడుగు

అక్టోబర్ 1న ఆదిలాబాద్‌లో మాల సంక్షేమ సంఘ భవనాన్ని ప్రారంభించనున్నట్లు, దీనికి మాల కులస్థులు పెద్ద సంఖ్యలో హాజర విజయవంతం చేయాలని ఆ సంఘం కోరారు. బుధవారం భవన ప్రారంభోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ హౌజింగ్‌బోర్డులో నూతన భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండల మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు కుమ్మరి సత్యనారాయణ, నిమ్మల ప్రశాంత్, నేతుల గంగన్న, సూరం రాహుల్, హర్ష రమేష్, ఏలుగు ఆనంద్, నర్సింగ్, లింగాల రాకేష్, దేవారెడ్డి, నక్క దేవన్న, కాడే నారాయణ పాల్గొన్నారు.

ఓటు అవగాహనపై కలెక్టర్ పాట

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఓటు అవగాహనపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పలు కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా ఓటు అవగాహనపై ఓ పాటను రాశారు. ఆదిలాబాద్ జిల్లాలో అందరం బైలెల్లి ఓటేద్దాం... ఆ దినం ప్రజాస్వామ్యానికి శుభదినం... ప్రజలందరూ కలిసి వచ్చే ఉత్సవం... తలరాతను మార్చే ఆయుధం తరతరాలను కదిలించే విప్లవం.. కులమత ప్రాంతాలకు ఓటు అతీతం అందరికీ ఓటు హక్కు సమానం అంటూ పాటలో తెలియజేశారు. ప్రతి నిత్యం జిల్లా పరిపాలనలో బీజీ, బీజీగా ఉండే కలెక్టర్ స్వంతంగా పాటను రాయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హెచ్‌ఎంను సత్కరించిన బ్లూ భీం యూత్ సభ్యులు

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు నూతనంగా వచ్చిన హెచ్‌ఎం వెంకట్‌రావును బుధవారం బ్లూ భీమ్ యూత్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన మురళీధర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లూ భీమ్ యూత్ సభ్యులు అధ్యక్షులు ప్రేమేందర్, చంద్రశేఖర్, ఆశన్న, సురేష్, అనిల్, వినోద్, ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 450 మంది సిబ్బంది, పోలీసు అధికారులతో బందోబస్తు ప్రక్రియను చేపడుతున్నామన్నారు. పట్టణంలో పది సెక్టార్లు, నాలుగు క్లస్టర్లు, 13 పికెట్స్, రెండు పెట్రోలింగ్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, క్యూఆర్టీ సిబ్బంది, అదనంగా స్పెషల్ పార్టీ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. తో పటిష్టంగా బందోబస్తును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో నిమజ్జన ప్రదేశంలో ప్రత్యకంగా సీసీటీవీల ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు.

మద్యం షాపులు మూసివేసి నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని మద్యం దుకాణాలను బుధవారం మూసివేసి వ్యాపారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ మంగళవారం ఓ దినపత్రికలో అంతటా నకిలీ, తనికీలు గాలికి, అని కథనంతో జిల్లా కేంద్రంలోని మద్యం దుకాణాలలో కల్తీ మద్యం విక్రయిస్తున్నారని నిరాధారమైన వార్తా కథనాన్ని ప్రచురించారన్నారు. ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురించి మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. ఈ విషయమై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులతో మద్యం దుకాణాలలో ఉన్న లిక్కర్ శాంపిల్స్ ల్యాబ్‌కు పంపడం జరిగిందని, ఇందులో ఎలాంటి కల్తీ లేదని వారు నిర్ధారించారని తెలిపారు. అవాస్తవాలు సృష్టించి నిరాధారమైన వార్తలు ప్రచురిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సాయంత్రం నుంచి యథావిధిగా మద్యం దుకాణాలను తెరిచారు.

నేడు ఆదిలాబాద్‌కు డబ్ల్యూడబ్ల్యూఈ రెజ్లర్ ర్యాలీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రానికి గురువారం డబ్ల్యూడబ్ల్యూఈ రెజ్లర్ ది గ్రేట్ ఖలీ వస్తున్నట్లు ఆదిత్య ఖండేష్కర్ సొసైటీ అధ్యక్షుడు ఆదిత్య తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిర్పెల్లిలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి గణేష్ నిమజ్జన వేడుకలను ఆయన హాజరవుతున్నారన్నారు. గురువారం సాయంత్రం అంబేద్కర్ చౌక్ నుండి నేతాజీ చౌక్ వరకు నిర్వహించే నిమజ్జన శోభయాత్రలో పాల్గొంటారని తెలిపారు. అందరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

ఆరె కులస్తులను కించపరిచేలా వ్యాఖ్యలు సరికావు



నవ తెలంగాణ-చింతలమానేపల్లి

ఆరె కులస్తులను కించపరిచేల వ్యాఖ్యలు చేయడం సరికావని, వెంటనే క్షమాపణ చెప్పాలని బీఎస్పీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ డోక రాజన్న, బొర్కుల్ శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వెంకన్న ఆరె కులస్థులను కించపరిచేల మాట్లాడారని ఆరోపించారు. అధికార పార్టీలో చేరాగానే కులస్తులను తక్కువ చేసి మాట్లాడడం విజ్ఞత కాదన్నారు. బీఎస్పీ కానీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఎస్పీ మండల అధ్యక్షులు గుమాసే లహంచు, నాయకులు నీలాగౌడ్ ఉన్నారు.

అక్టోబర్ 28న సింగరేణి గుర్తింపు ఎన్నికలు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు అక్టోబర్ 28న జరగనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ డిప్యూటీ సీఎల్‌సీ కార్యాలయంలో ఎలక్షన్‌పై నిర్వహించిన సమావేశంలో షెడ్యూల్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 7న నామినేషన్, 9న ఉపసంహరణ, 10న గుర్తింపుల కేటాయింపు, 28న ఎన్నికలు ఉంటాయన్నారు.